
అవినీతిపై అక్షర సమరం
మన అంకుశం
సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 234 | ఆదివారం 20 ఏప్రిల్ 2025 | పేజీలు : 4 | వెల : 3/-

# వైసీపీలో ఇన్‌చార్జిలుగా తెరపైకి కొత్త ముఖాలు





పార్టీలో ప్రక్షాళనకు వైఎస్ జగన్ శ్రీకారం
'ఉమ్మడి అనంతపురం' జిల్లా నుంచి ప్రారంభం
పెనుకొండ ఇన్‌చార్జిగా శిల్పా కాశేశ్వర్ పేరు ఖరారు
హిందూపురం, పెనుకొండ, రాయదుర్గం, రాప్తాడు, కదిరి ఇన్‌చార్జిలను కూడా మార్చాలని నిర్ణయం

**(అంకుశం ప్రత్యేక ప్రతినిధి, అనంతపురం, ఏప్రిల్ 20):**

రాష్ట్రంలో 2029లో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో అధికారం చేపట్టాలని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీవ్రంగా కసరత్తు చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో పార్టీ పటిష్టత కోసం ఇప్పటి నుంచే చర్యలు తీసుకుంటున్నారు. పార్టీలో కొందరు సీనియర్లు కార్యకర్తలను పట్టించుకోక పోవడంతో పాటు వర్గాలను పెంచి పోషించడం వల్ల గత ఎన్నికల్లో తీవ్రంగా నష్టపోయామని అధిష్టానం భావిస్తోంది. దీన్ని సరిచేసేందుకు రాజకీయాల పట్ల ఆసక్తి ఉండి చురుగ్గా ఉండే - మిగతా2లో





## అమరావతిలో నిర్మించే భారీ విగ్రహాల కోసం గుజరాత్‌లో అధ్యయనం



ఏక్తా నగర్‌లో ఉన్న సర్దార్ వల్లభాయి పటేల్ విగ్రహ నిర్మాణాన్ని పరిశీలించిన మంత్రి నారాయణ బృందం

**(అంకుశం, అమరావతి, ఏప్రిల్ 20):**

గుజరాత్ రాష్ట్రంలో పురపాలక శాఖ మంత్రి నారాయణ బృందం పర్యటన ఆదివారం కూడా కొనసాగింది. ఉదయం అహ్మదాబాద్ చేరుకున్న మంత్రి నారాయణ, అధికారులకు గుజరాత్ రాష్ట్ర ప్రోటోకాల్ అధికారులుఘ్నన స్వాగతం పలికారు. అహ్మదాబాద్ నుంచి ఏక్తా నగర్ కు బస్సులో ప్రయాణించి అక్కడున్న సర్దార్ వల్లభాయి పటేల్ భారీ విగ్రహాన్ని పరిశీలించారు. పటేల్ విగ్రహ నిర్మాణానికి ఉపయోగించిన సాంకేతికత, మెటీరియల్, ఇతర అంశాలను నిర్మాణ సంస్థ ప్రతినిధులు, గుజరాత్ అధికారులు వివరించారు. పటేల్ విగ్రహం చుట్టుపక్కల నిర్మించిన ఇతర నిర్మాణాలు కూడా పరిశీలించారు. పర్యటనలో మంత్రి నారాయణ వెంట సీఆర్డీయే కమిషనర్ కన్నబాబు, ఏడీసీ ఛైర్పర్సన్ లక్ష్మీ పార్థసారథి, గ్రీనింగ్ కార్పొరేషన్ ఎండీ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



## అనితర సాధ్యుడు చంద్రబాబు

వాడవాడలా చంద్రబాబు 75వ పుట్టిన రోజు వేడుకలు
పలుచోట్ల రక్తదాన శిబిరాలు
ప్రధాని మోదీ, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో పాటు వజ్రోత్సవ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మంత్రులు



**(అంకుశం, అమరావతి, ఏప్రిల్ 20):**

అనితర సాధ్యుడు చంద్రబాబు అని పలువురు ప్రముఖులు వెల్లడించారు. ఆదివారం ముఖ్యమంత్రి చంద్రబాబు 75వ పుట్టిన రోజు సందర్భంగా ప్రధాని నరేంద్రమోదీ, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌తో పాటు పలువురు మంత్రులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా పలుచోట్ల రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేశారు. నిరుపేద మహిళలకు చీరలు, దివ్యాంగులకు బియ్యం దుప్పటి వంటివి అందజేశారు. ఆర్థికంగా కుంగిపోయి.. అభివృద్ధి అగమ్యగోచరంగా తయారై.. శాంతిభద్రతలు క్షీణించిపోయిన ఒక రాష్ట్ర ప్రగతిని పునర్జీవింప చేయడం నారా చంద్రబాబు నాయుడు లాంటి దార్శనికునికి మాత్రమే సాధ్యం. అటువంటి పాలనాదక్షునికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు అంటూ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ఆవిర్భావం నుంచి నవ్యాంధ్రప్రదేశ్ వరకు చరిత్ర రాస్తే సగానికి సగం చంద్రబాబు అధ్యాయాలు ఉంటాయని రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, నవ్యాంధ్ర రథసారధి ,బడుగు, బలహీన వర్గాల ఆశా జ్యోతి చంద్రబాబు అని ఆయనకు మున్సిపల్ శాఖ మంత్రి - మిగతా2లో

## మెగా డీఎస్సీ నోటీఫికేషన్ విడుదల



**అమరావతి**

ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్నవారికి ఏపీ ప్రభు త్వం పండుగ లాంటి శుభవార్త తెలిపింది. ఏపీ ప్రభుత్వం ఆదివారం ఉదయం మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మెగా డీఎస్సీ ఫైలుపైనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తొలి సంతకం చేసిన విషయం తెలిసిందే.

## రాజకీయాల్లో గొప్ప మేధావి సీఎం చంద్రబాబు

ఎంపి కేశినేని కార్యాలయంలో సీఎం జన్మదిన వేడుకలు
కేక్ కట్ చేసిన ఎంపి కేశినేని శివనాథ్

**అంకుశం ప్రతినిధివిజయవాడ : ఏప్రిల్ 20**

దేశంలో ఏ రాష్ట్రంలో ఏ రాజకీయ నాయకునికి లేని గొప్ప గుణం చంద్రబాబుకు ఉందని ఏ సంక్షోభవం సంభవించిన దాన్ని సంక్షేమంగా తీర్చిదిద్దగల మేధావి ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక్కరే, ఆయన జన్మదినం రాష్ట్రానికి ఒక వరం అంటూ విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ కొనియాడారు. ముఖ్యమంత్రి - మిగతా2లో



# వైసీపీలో ఇన్‌చార్జిలుగా తెరపైకి కొత్త ముఖాలు

-మొదటిపేజీ తరువాయి

కొత్త వ్యక్తుల కోసం అన్వేషణ ప్రారంభమైంది. ఆ మేరకు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆలోచిస్తున్నారు. కొత్త వ్యక్తులను పార్టీలోకి ఆహ్వానించి అవకాశం ఇస్తే పార్టీలో క్షేత్రస్థాయిలో నెలకొన్న వర్గాలను ఒకే తాటిపైకి తీసుకొచ్చే అవకశాలున్నాయని భావిస్తున్నారు. ఇందులో భాగంగానే ఉమ్మడి అనంతపురం జిల్లా నుంచి ప్రక్షాళన మొదలు పెట్టాలని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీవ్ర కసరత్తు చేస్తున్నారు. తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా ఉన్న పెనుకొండలో 2029 ఎన్నికల్లో కాళేశ్వరస్వామి సతీమణి శిల్పకు అవకాశం ఇవ్వాలని భావిస్తున్నారు. అందుకోసమే ఆమెను పెనుకొండ నియోజకవర్గం ఇన్‌చార్జిగా నియమించాలని ఇప్పటికే నిర్ణయించారు. ఇక అధికారిక ప్రకరటనే తరువాయి అని చెప్పవచ్చు. 2019 ఎన్నికల్లో కురుబ సామాజిక వర్గానికి చెందిన మాలగుండ్ల శంకరనారాయణ పెనుకొండ పోటీ చేసి విజయం సాధించడమే కాకుండా ఏకంగా మంత్రి అయ్యారు. 2024లో జరిగిన ఎన్నికల్లో శంకరనారాయణను అనంతపురం ఎంపీ అభ్యర్థిగా రంగంలోకి దింపి పెనుకొండ అసెంబ్లీకి కళ్యాణదుర్గం నుంచి ఎన్నికైన ఉషాశ్రీ చరణ్‌ను పోటీ చేయించారు. ఎంపీగా పోటీ చేసే ఇష్టంలేక శంకరనారాయణ పార్టీపై గుర్రుగా ఉండటం కారణంగా ఏడాది కిందట జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఉషాశ్రీ చరణ్ విజయం కోసం శంకరనారాయణ వర్గం సహకరించలేదనేది పార్టీ అంతర్గత విచారణలో తేలింది. కాళేశ్వరస్వామి సతీమణి శిల్ప రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారు కావడంతో అక్కడ శంకరనారాయణ, ఉషాశ్రీ చరణ్ కాకుండా శిల్పకు అవకాశం ఇస్తే రెడ్డి సామాజిక వర్గనికి చెందిన వారందూ ఒకే తాటిపైకి వస్తారని భావిస్తున్నారు. పెనుకొండ ఇన్‌చార్జిగా శిల్ప పేరు దాదాపుగా ఖరారు కాండంతో ఉషశ్రీ చరణ్‌ను తిరిగి కళ్యాణదుర్గం ఇన్‌చార్జిగా నియమించాలని పార్టీ భావిస్తున్నా ఆమె మాత్ర తనకు హిందూపురం అవకాశం ఇవ్వాలని అధిష్టానంపై ఒత్తిడి తెస్తున్నారు. కళ్యాణదుర్గం నుంచి పోటీ చేసిన తలారి రంగయ్యను గతంలో మాదిరి అనంతపురం పార్లమెంట్ ఇన్‌చార్జిగా నియమిస్తే ఎలా ఉంటుందనేది కూడా పార్టీ ఆలోచిస్తోంది. హిందూపురం నుంచి గత ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ నుంచి పోటీ చేసిన టి.ఎన్.దీపిక ఎన్నికల తర్వాత దాదాపు కన్పించకుండా పోయారు. అక్కడ తనకు అవకాశం ఇస్తే పార్టీని పటిష్టపరుస్తానని ఉషా శ్రీ చరణ్ కోరుతున్నట్లు సమాచారం. అయితే అక్కడ మరో కొత్త వ్యక్తి పేరును కూడా పార్టీ పరిశీలిస్తోంది. హిందూపురంతో పాటు రాయదుర్గం, రాప్తాడు, కదిరి నియోజకవర్గాల్లో కూడా చురుకైన కొత్త వ్యక్తుల కోసం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీవ్రంగా కసరత్తు చేస్తున్నట్లు అత్యంత విశ్వసనీయ వర్గాల ద్వారా సమాచారం అందింది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో మరిన్ని నియోజకవర్గాల్లో ప్రస్తుతం ఉన్న ఇన్‌చార్జిలను తొలగించి కొత్తవారికి అవకాశం ఇవ్వాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది.

**జగన్ పర్యటనలో వారిద్దరూ దూరం దూరం..**

రామగిరి మండలం పాపిరెడ్డిపల్లికి చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త కురుబ సామాజిక వర్గానికి చెందిన లింగమయ్యపై తెలుగుదేశం పార్టీ నాయకులు దాడి చేయడంతో మృతి చెందిన విషయం తెలిసిందే. బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ నెల 8వ తేదీన రామగిరి మండలం పాపిరెడ్డిపల్లికి వచ్చి పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందని బాధిత కుటుంబానికి భరోసా ఇచ్చారు. అయితే ఆ సమయంలో పార్టీ నేతల మధ్య లుకలుకలు ఉన్నట్లు జగన్‌మోహన్‌రెడ్డి గుర్తించారు. లింగమయ్యను రాజకీయంగా హత్య చేస్తే అదే సామాజిక వర్గానికి చెందిన మాజీ మంత్రి మాలగుండ్ల శంకరనారాయణ, మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ అధికారపార్టీ అరాచకాలపై పెద్దగా స్పందించలేదని, తన పర్యటనలో కూడా వారిద్దరూ అంటీము ట్టనట్లు వ్యవహరిస్తున్నట్లు గమనించిన జగన్‌మోహన్‌రెడ్డి కనీసం వారిద్దరిపై కన్నెత్తి చూడలేదని, వారు నమస్కరించినా ప్రతి నమస్కారం చేయలేదని పార్టీలో బాగా చర్చ నడుస్తోంది. దీంతో కురుబ సామాజిక వర్గానికి చెందిన శంకరనారాయణ, గోరంట్ల మాధవ్‌ను పార్టీలో దూరం పెట్టాలని దాదాపుగా నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. ఏదిఏమైనా ఉమ్మడి అనంతపురం జిల్లాలో మరిన్ని నియోజకవర్గాలకు కొత్త వ్యక్తులు ఇన్‌చార్జిలుగా వచ్చే అవకాశం ఉంది.

# గుజరాత్‌లో పర్యటిస్తున్న మంత్రి నారాయణ బృందం



అతిపెద్దదైన సర్ధార్ వల్లభాయి పటేల్ విగ్రహాన్ని పరిశీలించారు...597 అడుగుల ఎత్తుతో ప్రపంచలోనే అతి భారీ విగ్రహం నిర్మాణం ఏ విధంగా జరిగింది...ఎలాంటి సాంకేతికత ఉపయోగించారు...విగ్రహం తయారీలో ఎలాంటి నిర్మాణ సామాగ్రి ఉపయోగించారనే విషయాలను అడిగి తెలుసుకున్నారు...ఆ తర్వాత స్థానిక అధికారులతో పాటు పటేల్ విగ్రహ నిర్మాణ సంస్థ అయిన ఎల్ అండ్ టీ ప్రతినిధులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పూర్తి సమాచారాన్ని మంత్రి బృందానికి వివరించారు...నర్మదా నది ఒడ్డున ఉన్న ఈ విగ్రహం నిర్మాణం అధ్యయనం ద్వారా అమరావతిలో నిర్మించదలచిన పలు విగ్రహాలపై ఒక స్పష్టత వస్తుందని భావిస్తున్నారు..అమరావతిలో ఎన్టీఆర్ విగ్రహం తో పాటు మరికొంతమంది ప్రముఖుల భారీ విగ్రహాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది...దాంట్లో భాగంగానే వల్లభాయ్ పటేల్ విగ్రహాన్ని సందర్శించింది మంత్రి బృందం...విగ్రహం పరిశీలనతో పాటు దానికి అనుగుణంగా నిర్మించిన మరిన్ని కట్టడాలను మంత్రి బృందం పరిశీలించింది. ఆ తర్వాత మధ్యాహ్నం ఏక్తానగర్ నుంచి అహ్మదాబాద్ శివారులోని గాంధీనగర్ జిల్లాలో ఉన్న గిఫ్ట్ సిటీని మంత్రి బృందం సందర్శించింది...దేశంలోనే మొదటి ఇంటర్నేషనల్ ఫైనాన్సియల్ సర్వీసెస్ సెంటర్ గా గిఫ్ట్ సిటీ ఉంది.మొత్తం 866 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న గిఫ్ట్ సిటీలో ప్రత్యేక ఆర్థిక మండలి(సెజ్)తో పాటు అనేక సంస్థలు, కంపెనీలు,బ్యాంకలు,ఫిన్ టెక్ సంస్థలు ఉన్నాయి..గిఫ్ట్ సిటీని నేషనల్ హైవేస్ తో పాటు రైల్వే,మెట్రో రైల్వే లైన్ లకు కనెక్ట్ చేసారు...గిఫ్ట్ సిటీకి సంబంధించిన పూర్తి సమాచారంతో పాటు అక్కడ కార్యకలాపాల గురించి కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా గుజరాత్ అధికారులు వివరించారు...గిఫ్ట్ సిటీలో ఉన్న ఆటోమేటెడ్ చెత్త సేకరణ విధానం,5.5 కిలోమీటర్ల పొడవుతో 8 సర్వీస్ లకు సంబంధించిన పైపులు వెళ్లే యుటిలిటీ టన్నెల్ ను మంత్రి బృందం పరిశీలించింది. గిఫ్ట్ సిటీ సందర్శన తర్వాత మంత్రి నారాయణ బృందం అహ్మదాబాద్ లోని యూనివర్శిటీని సందర్శించింది..ఈ యూనివర్శిటీ సహజ మరియు అభివృద్ధి చెందిన పర్యావరణం,సంబంధిత విభాగాలలో వివిధ కోర్సులను అందిస్తోంది..రాజధానిలో పర్యావరణ పరిరక్షణకు తీసుకోవలసిన అంశాలపై యూనివర్శిటీ అధికారులతో మంత్రి బృందం చర్చించింది..ఇప్పటికే అమరావతిని బ్లూ - గ్రీన్ సిటీగా నిర్మించేలా మాస్టర్ ప్లాన్ రూపొందించింది ప్రభుత్వం...మాస్టర్ ప్లాన్ కు తగిన విధంగా తీసుకోవలసిన చర్యలపై చర్చించారు... మొదటి రోజు చివర్లో మంత్రి నారాయణ బృందం సబర్మతి రివర్ ఫ్రంట్ ను సందర్శించింది...అహ్మదాబాద్ లోని సబర్మతి నది ఒడ్డున అభివృద్ధి చేసిన ప్రాంతాన్ని రివర్ ఫ్రంట్ గా పిలుస్తారు.సబర్మతి నదీ తీర ప్రాంతం అభివృద్ధి కోసం గుజరాత్ ప్రభుత్వం ప్రత్యేకంగా సబర్మతి రివర్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ను కూడా ఏర్పాటుచేసింది.నదీ తీరాన్ని రక్షించడంతో పాటు పర్యావరణ హితంగా ఉండేలా ,ప్రజలకు ఆహ్లాదాన్ని పంచేలా ఎంతో అద్భుతంగా రివర్ ఫ్రంట్ ను అభివృద్ధి చేసింది.అమరావతి కూడా కృష్ణా నది ఒడ్డున నిర్మిస్తుండటంతో,రివర్ ఫ్రంట్ అభివృద్ధి చేసేలా ప్రణాళికలు రూపొందించారు..దీనికోసం సబర్మతి రివర్ ఫ్రంట్ ను ఏవిధంగా అభివృద్ధి చేసారనే దానిపై అధ్యయనం చేసారు..ముందుగా సబర్మతి రివర్ ఫ్రంట్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ అధికారులు రివర్ ఫ్రంట్ పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. మొదటి రోజు పర్యటన ముగిసిన తర్వాత అహ్మదాబాద్ లోనే రాత్రికి బస చేసారు మంత్రి నారాయణ,అధికారులు..రేపు(సోమవారం)ఉదయం స్పోర్ట్స్ సిటీని సందర్శిస్తారు...స్పోర్ట్స్ సిటీ సందర్శనలో భాగంగా నరేంద్ర మోడీ క్రికెట్ స్టేడియంను మంత్రి బృందం సందర్శించనుంది.

# తెలుగు ప్రజల అభ్యున్నతికి పునరంకితమవుతా

సాధించాలి” అని చంద్రబాబు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు జన్మదినం ఈ రోజు. ఈ నేపథ్యంలో తెలుగు రాష్ట్రాల్లోనే కాక ప్రపంచవ్యాప్తంగా ఉన్న టీడీపీ శ్రేణులు, ఆయన అభిమానులు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు సైతం వారు చేపట్టారు. ఈ నేపథ్యంలో యూరప్ పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబు నాయుడు.. తన ఎక్స్ ఖాతా వేదికగా స్పందించారు. తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కార్యకర్తలు, అభిమానులు, ప్రజలకు, ప్రముఖులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ప్రజలు చూపిన అభిమానం, ఆప్యాయతతో మనసు ఉప్పొంగిందని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. తెలుగుజాతి అభ్యున్నతికి పునరంకితం అవుతానని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ప్రపంచంలోనే శక్తిమంతంగా తెలుగుజాతి ఉండాలన్నది తన అభిమతమని ఆయన ఆకాంక్షించారు. ఇంకా ఆయన ఏమన్నారంటే.. “నా పుట్టినరోజున మీరు అందించిన శుభాకాంక్షలు, మీరు చూపించిన అభిమానం, ఆప్యాయతతో నా మనసు ఉప్పొంగింది. ఇప్పటి వరకు నా ప్రయాణంలో నాకు తోడుగా నిలిచినందుకు మీ అందరికీ కృతజ్ఞతలు. 75 ఏళ్ల నా జీవన ప్రయాణంలో,47 ఏళ్ల నా రాజకీయ ప్రస్థానంలో నాకు ఎల్లప్పుడూ తోడునీడగా ఉండి,నన్ను ముందుకు నడిపించిన ప్రతి ఒక్కరికీ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలుపుతున్నాను. ప్రజాసేవ చేసేందుకు నాలుగోసారి ముఖ్యమంత్రిగా అవకాశమిచ్చిన తెలుగు ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటాను.ఇది ఎవరికీ దక్కని అరుదైన గౌరవం అపురూప అవకాశం. మీ



ఆదరాభిమానాలు, నాపై మీరు ఉంచిన నమ్మకం నాలో బాధ్యతను, నిబద్ధతను మరింత పెంచాయి. తెలుగు సమాజ పురోగతి కోసం అలుపు లేకుండా పని చేసేలా మీరంతా నాలో ఉత్సాహం నింపారు. మీ భవిష్యత్ కలలు, ఆకాంక్షలను సాకారం చేయాడానికి నిరంతరం కష్టపడి పని చేస్తానని మాటిస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాభివృద్ధి కోసం, తెలుగు ప్రజల అభ్యున్నతి కోసం పునరంకితమవుతానని నా జన్మదినం రోజున వినమ్రంగా తెలియజేస్తున్నాను. స్వర్ణాంధ్ర-2047 విజన్ మీ అందరి ఆకాంక్షల సమాహారం.మీ మద్దతుతో,మీ సహకారంతో,సమిష్టి కృషితో ఆ కలను నిజం చేస్తాను. నా ప్రతీ అడుగు, నా ప్రతీ ఆలోచన, ప్రతీ కార్యక్రమం మీ ఉజ్వల భవిష్యత్తు కోసమే.అందరికీ అవకాశాలు కల్పించేలా,ప్రతి పౌరుడి భవిష్యత్తుకు భరోసా నిచ్చేలా పాలన అందిస్తాను.ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ ఆవిష్కరణలకు , అవకాశాలకు కేంద్రంగా మలచాలనేది నా తపన.‘థింక్ గ్లోబల్లీ- యాక్ట్ గ్లోబల్లీ’ విధానంతో రాష్ట్రాన్ని నాలెడ్జ్ ఎకానమీగా తీర్చిదిద్దుకుందాం. సమాజంలో అసమానతలు పోవాలి. పేద-ధనిక వర్గాల మధ్య అంతరాలు తగ్గాలి. పేదరికం లేని సమాజం స్థాపించాలనేదే నా సంకల్పం. అందుకే పీ4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం.. మూడు దశాబ్దాల నాడు నేను ప్రవేశపెట్టిన ‘జన్మభూమి’ సమాజంలో ఎంతో మార్పు తెచ్చింది. ఈసారి తీసుకువచ్చిన ‘పీ4’తో రాష్ట్రంలో పేద కుటుంబాలను... స్వర్ణ కుటుంబాలుగా చేయాలనేది నా ప్రయత్నం. ప్రతి సంపన్న వ్యక్తి పేదవాడి శ్రేయస్సు కోసం పాటుపడాలి. వ్యక్తి శ్రేయస్సే... సమాజ శ్రేయస్సుగా నేను విశ్వసిస్తాను. జనం మన బలం... జనాభా సమర్ధ నిర్వహణ ద్వారా సమగ్ర అభివృద్ధి సాధించవచ్చు. ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా తెలుగు ప్రజలు సాధిస్తున్న విజయాలు మనకెంతో గర్వకారణంగా నిలుస్తున్నాయి. అత్యధిక తలసరి ఆదాయం ఆర్జిస్తున్నవారిలో ముందువరుసన ఉన్నాం. మనం కలిసికట్టుగా పని చేస్తే మరిన్ని తిరుగులేని విజయాలు సాధించగలం. 2047 నాటికి ప్రపంచంలోనే శక్తివంతమైన జాతిగా తెలుగు జాతిని నిలపాలన్నదే నా అభిలాష. ఆత్మగౌరవం, ఆత్మవిశ్వాసం తెలుగు ప్రజల రక్తంలోనే ఉంది. దేశభక్తి చాటేలా వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర లక్ష్యాల సాధనకు చేయి చేయి కలుపుదాం. నాతో పాటు, అందరూ ఇందులో భాగస్వాములు అయ్యేలా ఆహ్వానిస్తున్నాను. నా పుట్టినరోజు సందర్భంగా మారుమూల పల్లె నుంచి దేశ,విదేశాల వరకు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించిన కార్యకర్తలకు, నాయకులకు, అభిమానులకు, ప్రజలకు....అందరికీ మరోసారి ధన్యవాదాలు” అంటూ ట్వీట్ చేశారు.

## అనితర సాధ్యుడు చంద్రబాబు



-మొదటిపేజీ తరువాయి

నారాయణ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, రెవెన్యూ, రిజిస్ట్రేషన్, స్టాంప్స్ శాఖామాత్యులు అనగాని సత్యప్రసాద్, వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తదితరులు చంద్రబాబుకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

## రాజకీయాల్లో గొప్ప మేధావి సీఎం చంద్రబాబు :



-మొదటిపేజీ తరువాయి

చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ కార్యాలయం చాలా ఘనంగా జరిగాయి.
ముందుగా ఎంపి కేశినేని శివనాథ్ ఎన్టీఆర్ భవన్ ఆవరణలో ఏర్పాటు చేసిన చంద్రబాబు ఫోటో గ్యాలరీ ను ప్రారంభించారు. ఆర్టిస్టు బాలు గీసిన చిత్రాలను ఆసక్తిగా తిలకించారు. అనంతరం సీఎం చంద్రబాబు జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్ ను స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్, ఎపి బిల్డింగ్ అదర్ కనస్ట్రక్షన్ కార్పొరేషన్ గొట్టుముక్కల రఘురామరాజు, టిడిపి అధికార ప్రతినిధి నాగుల్ మీరా లతో కలిసి కట్ చేసి ప్రజలందరీ తరుపున సీఎం చంద్రబాబు కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సీఎం చంద్రబాబు చిత్రాలను అద్భుతంగా చిత్రీకరించిన ఆర్టిస్ట్ బాలుతో పాటు ఆయన కుమార్తె సాయిశ్రీ ను ఎంపి కేశినేని శివనాథ్ శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ అంబేద్కర్ చెప్పిన పే బ్యాక్ సోసైటీ నినాదాన్నిదేశంలో ఎవరూ చేయని విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పీ4 విధానంతో ఆచరణలోకి తీసుకువచ్చాడని కొనియాడారు. దేశ ప్రధాన మంత్రి నరేంద్రమోదీకి తోడుగా వుంటూ ఎన్నో పథకాలు, సంక్షేమ కార్యక్రమాలకు సలహాలు ఇస్తూ దేశాభివృద్ధికి కూడా కృషి చేస్తున్నారన్నారు. భవిష్యత్తు గురించి ఆలోచిస్తూ దేశానికి దశదిశా నిర్దేశించే ఇద్దరు ముగ్గురు నాయకుల్లో సీఎం చంద్రబాబు ఒకరన్నారు. 2019 నుంచి 2024 వరకు దగాపడ్డా రాష్ట్రంలో ప్రజలందరూ చంద్రబాబు విలువ, ఆయన విజన్ అర్థం చేసుకుని అసెంబ్లీ ఎన్నికల్లో అపూర్వ విజయం అందించి సీఎం చేయటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు,రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఫతావుల్లాహ్, రాష్ట్ర తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు షేక్ ఆషా, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి ఎమ్.ఎస్.బేగ్, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు చెన్నుపాటి ఉషారాణి, మాజీ మేయర్ కోనేరు శ్రీధర్, మాజీ కార్పొరేటర్ ఎరుబోతు రమణ, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెగా డీఎస్సీ నోటీఫికేషన్ విడుదల

-మొదటిపేజీ తరువాయి


మంత్రి నారా లోకేష్ ఉద్ఘాటించారు. 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి సంబంధించి ఈ నోటిఫికేషన్ విడుదల చేశామని ప్రకటించారు. ప్రభుత్వ జిల్లా పరిషత్, మండల పరిషత్, మున్సిపల్ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న సుమారు 13,192 పోస్టులు భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఎస్జీటీ , స్కూల్ అసిస్టెంట్‌తో పాటు 52 ప్రిన్సిపాల్, 273 పీజీటీ, 1718 టీజీటీ పోస్టులను రాష్ట్ర, జోన్ స్థాయి కోటాలో భర్తీ చేయనున్నాట్లు ప్రకటించారు.
ఎలా దరఖాస్తు చేసుకోవాలంటే...
అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు అన్ని వివరాలు cse.ap.gov.in, apdsc.apcfss.in లో పొందుపరిచామని చెప్పారు. అప్లై చేసుకోవాలని భావించే అభ్యర్థులు ఏప్రిల్ 20వ తేదీ నుంచి మే 15వ తేదీ వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. జూన్ 6వ తేదీ నుంచి జూలై 6వ తేదీ వరకు సీబీటీ విధానంలో ఈ పరీక్షలు జరుగనున్నాయని తెలిపారు. మెగా డీఎస్సీ -2025 పరీక్షకు సంబంధించిన పూర్తి సమాచారం, ఉపాధ్యాయ పోస్టుల వివరాలు, పరీక్షా షెడ్యూలు, సిలబస్, నోటిఫికేషన్, హెల్ప్‌డెస్క్ వివరాలు సంబంధిత వెబ్‌సెట్‌లో అందుబాటులో ఉంటాయని లోకేష్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా డీఎస్సీ అభ్యర్థులందరికీ మంత్రి నారా లోకేష్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. దరఖాస్తు ప్రక్రియ సజావుగా సాగడానికి మంత్రి నారా లోకేష్ వీడియో విడుదల చేశారు.

## రోజాకు జనసేన వార్నింగ్

**తిరుపతి :** తిరుమల గోశాల వివాదం రచ్చ రచ్చ అవుతోంది. గోవుల మరణాలపై వైసీపీ వర్సెస్ టీడీపీ యుద్ధమే జరుగుతోంది. భూమనకు మద్దతుగా గురువారం రోజా ఎంట్రీ ఇచ్చారు. అయితే, టీటీడీనో, టీడీపీనో విమర్శించకుండా పవన్ కల్యాణ్‌పైనే ఎక్కువగా అటాక్ చేస్తూ మైండ్ గేమ్ ఆడారు ఆర్కే రోజా. సనాతన ధర్మాన్ని కాపాడుతానని చెబుతున్న పవన్ కల్యాణే.. టీటీడీ అరాచకాలు, గోవుల మృతిపై సమాధానం చెప్పాలని నిలదీశారు. తిరుమల వెంకన్నతో పెట్టుకుంటే ఎవరికీ పుట్టగతులు ఉండవని.. పవన్‌కు కూడా ఇటీవలే ఈ విషయం అనుభవంలోకి వచ్చిందంటూ.. పరోక్షంగా మార్క్ శంకర్ ఘటనను ప్రస్తావిస్తూ కాంట్రవర్సీ కామెంట్స్ చేశారు.తమ సేనానిని రోజా అన్నేసి మాటలు అంటుంటే జనసైనికులు ఊరుకుంటారా? ఆ పార్టీ సీనియర్ లీడర్ బొలిశెట్టి సత్యనారాయణ, జనసేన కార్పొరేటర్ మూర్తి యాదవ్‌లు రంగంలోకి దిగారు. రోజాకు అర్థమయ్యే భాషలోనే ఘాటైన విమర్శలు చేశారు. గోశాల ఘటనపై భూమన కరుణాకర్‌రెడ్డి డ్రామాలు చేస్తున్నారని మండిపడ్డారు.కరుణాకర్‌రెడ్డి హారతి డ్రామా ఆడారని.. ఇప్పుడు గోవుల డ్రామా ఆడుతున్నారని జనసేన నేత బొలిశెట్టి సత్యనారాయణ మండిపడ్డారు. భూమాన వలన తిరుమల ప్రతిష్ఠ దిగజారిందన్నారు. గోశాలకు వెళ్లనివ్వడం లేదని కరుణాకర్ రెడ్డి అనడం పచ్చి అబద్ధమన్నారు. ఇక, రోజాను మాటలతో చెడుగుడు ఆడుకున్నారు బొలిశెట్టి. ఆర్కే రోజా.. ఆడా, మగా, హిజ్రా కూడా కాని.. నాల్గవ జాతికి చెందిన వ్యక్తి అంటూ ఫైర్ అయ్యారు. రోజా గతంలో దర్శనం టికెట్లు బ్లాక్‌లో అమ్ముకొని కోట్లు గడించారని విమర్శించారు. ఇప్పుడా దందా ఆగిపోవడంతో.. తిరుమలపై అసత్య ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# చంద్రబాబు అంటేనే ఉక్కు సంకల్పం





- సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే పరిటాల సునీత
- తిరుమలదేవర దేవస్థానంలో చంద్రబాబు గోత్రనామాలతో అర్చనలు
- మనవడు పరిటాల రవీంద్ర, మనవరాలు పరిటాల అమైరాతో కలసి కేక్ కట్ చేసిన సునీత
- చంద్రబాబు చిత్రపటాన్ని ముద్దాడిన పరిటాల రవీంద్ర, అమైరా
- రాప్తాడు నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా చంద్రన్న జన్మదిన వేడుకలు

**అంకుశం న్యూస్ అనంతపురం ఏప్రిల్ 20:** దేశ చరిత్రలో రాజకీయ ముఖచిత్రంలో చంద్రబాబు నాయుడు ఒక రోల్ మోడల్ అనివిజయాలకు పొంగిపోకుండా.. అపజయాలకు కుంగిపోకుండా 47ఏళ్లుగా రాజకీయాలు చేస్తున్న నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు అని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. సీఎం చంద్రబాబు 75వ జన్మదిన వేడుకల్ని రాప్తాడు నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఆరు మండలాల్లో నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అన్ని చోట్లా ఆలయాల్లో పూజలు, సేవా కార్యక్రమాలు నిర్వహించారు. రామగిరి మండలం తిరుమల దేవర వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రత్యేక పూజలు నిర్వహించారు. చంద్రబాబు గోత్రనామాలతో అర్చనలు నిర్వహించారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం అక్కడే కార్యకర్తలు, నాయకుల సమక్షంలో భారీ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఆతర్వాత అనంతపురంలోని తన నివాసంలో తన మనవుడు జూనియర్ పరిటాల రవీంద్ర, మనుమరాలు పరిటాల అమైరా రవీంద్రతో చంద్రబాబు జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. పరిటాల రవీంద్ర, అమైరా ఇద్దరూ కేక్ కట్ చేశారు. అనంతరం చంద్రబాబు చిత్రపటాన్ని ముద్దాడారు. ఇది చూసిన ఎమ్మెల్యే సునీత వారితో సందడిగా గడిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ఒకప్పుడు ఎన్టీఆర్ వలనే మేము రాజకీయాల్లోకి వచ్చామని.. పరిటాల రవి మరణం తర్వాత ఒక తండ్రిగా మమ్మల్ని వెన్నంటే ఉండి నడిపిస్తున్న నాయకుడు చంద్రబాబు అన్నారు. ఆయనలాంటి నాయకుడు.. దేశంలో మరెవరూ లేరన్నారు. క్రమశిక్షణ, అంకిత భావం, ముందు చూపు ఉన్న నాయకుడు చంద్రబాబు అని.. ఆయన జీవితంలో ఎన్నో సంక్షోభాలను చాలా ధైర్యంగా ఎదుర్కొన్నారన్నారు. గత 20ఏళ్లలో పార్టీ ఎదుర్కొన్న కష్టాలు చూసి అసలు టీడీపీ ఉంటుందా అని చాలా మంది సందేహపడ్డారని..కానీ ఆయన మళ్లీ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చి.. ఇదే టీడీపీ సత్తా అని నిరూపించారన్నారు. అలాంటి వ్యక్తి నాయకత్వంలో మేము నడుస్తున్నందుకు గర్వంగా ఉందని ఎమ్మెల్యే సునీత అన్నారు....

## టీడీపీ కేంద్ర కార్యాలయంలో
# ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు




- మన చంద్రన్న బుక్ & సాంగ్ రిలీజ్
- గుమ్మడి గోపాలకృష్ణను అభినందించిన నేతలు
- బుక్ ను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరిన టీడీ జనార్దన్

పుడతారు మానవులు ఎందరో చరిత్రను సృష్టించేది కొందరే అంటూ చంద్రన్నపై నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ రాసిన అద్భుతమైన పాటను అలాగే చంద్రబాబు రాజకీయ అరంగేట్రం నుంచి నేటి వరకు ప్రజలకోసం, బడుగు బలహీన వర్గాల సాధికారతకోసం, నాడు ఉమ్మడి రాష్ట్ర సంక్షేమం కోసం, నేడు నవ్యాంధ్ర నిర్మాణం కోసం చంద్రబాబు చేస్తున్న కృషిపై పొలిట్ బ్యూరో సభ్యులు టీడీ జనార్ధన్ ఫోటోలతో రూపొందించిన మన చంద్రన్న బుక్ ను నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నేతలు ఘనంగా రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చేసిన మంచిని మరచిపోతున్న ఈ రోజుల్లో ప్రజల శ్రేయస్సుకోసం, వారి ఉన్నతికోసం ప్రజా నాయకుడు చంద్రన్న చేసిన మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు తీసుకొచ్చిన మన చంద్రన్న బుక్ అద్భుతమని.. ఎంతో వివరంగా ఫోటోలతో చంద్రబాబు 50 ఏళ్ల రాజకీయ చరిత్రలో ఆయన ప్రజలకు చేసిన మేలు స్పష్టంగా తెలియజేస్తుందన్నారు. దీన్ని అందరూ ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. అలాగే చంద్రబాబు జైల్లో ఉన్నప్పుడు, నాడు రాష్ట్రంలో విధ్వంసక పాలనపై గోపాలకృష్ణ రాసిన పాటలు అందరిని కట్టి పడేశాయని.. సమాజంలో మంచి కోసం ఇంకా మరిన్ని పాటలు గోపాలకృష్ణ రాయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, మంత్రి అచ్చెన్నాయుడు, పొలిట్ బ్యూరో సభ్యులు టీడీ జనార్దన్, మాజీ ఎమ్మెల్సీ అశోక్ బాబు, మాజీ మంత్రి నన్నపనేని రాజకుమారి, టీడీపీ నాలెడ్జ్ సెంటర్ చైర్మన్ గురజాల మాల్యాద్రి, మాజీ డిప్యూటీ స్పీకర్ బూరగడ్డ వేదవ్యాస్, మాజీ ఎమ్మెల్సీలు వీవీవీ చౌదరి, ఏఎస్ రామకృష్ణ, చైర్మెన్ లు కొమ్మారెడ్డి పట్టాభిరామ్, వీరంకి గురుమూర్తి, హజ్ కమిటీ చైర్మెన్ హాజీ హసన్ బాషా, గుమ్మడి గోపాలకృష్ణ, గొట్టిముక్కల రఘురామరాజు నేతలు ఏవీ రమణ, బుచ్చి రాంప్రసాద్, కోమటి జయరాం, వందనాదేవి, కోవెలమూడి రవీంద్ర, పాతర్ల రమేష్, రాజశేఖర్, %వ్రా% సాహెబ్, మీడియా కోఆర్డినేటర్ ధారపనేని నరేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## 21న రాప్తాడులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం

- : రాప్తాడు మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- : జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,



**అంకుశం న్యూస్ అనంతపురం, ఏప్రిల్ 20 :** రేపుఈనెల 21వ తేదీన సోమవారం రాప్తాడులో ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని రాప్తాడు మండల పరిధిలోని ప్రసన్నాయనపల్లి గ్రామంవద్దనున్న ఆర్.జె.సి కల్యాణ మండపంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును మరియు పాత రసీదును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రాప్తాడు మండల ప్రజలు ప్రత్యేక పిజిఆర్ఎస్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు

# స్వర్ణాంధ్ర విజన్ రూపకర్త చంద్రబాబు



- పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఘనంగా సిఎం చంద్రబాబు బర్త్ డే వేడుకలు .
- అభిమానుల మధ్య ఘనంగా సంబరాలు,సేవ కార్యక్రమాలు

**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి 20:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన వేడుకల సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలసి అనంతపురంలో పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,ఆమె కవల పిల్లలైన పల్లె వియాన్ , వన్ష్ తో కలసి ఆదివారం ముఖ్యమంత్రి 75 వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెదేపా అభిమానులు ,కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, ఎంతో అనుభవజ్ఞుడైన సమర్ధవంతమైన నాయకత్వ లక్షణాలు కలిగిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఉండడటం తెలుగు ప్రజలు చేసుకున్న అదృష్టం అన్నారు. ఈరోజు అప్పుల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్ ఇప్పుడిప్పుడే అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోందని దానికి ముఖ్య కారణం ఎంతో అనుభవజ్ఞుడు ,కార్య దక్షుడు ,అభివృద్ధి కాముకుడు మనకు ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ఉన్నారని తెలిపారు. చంద్రబాబు నాయుడు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యులతో కలసి కోట్లాది మంది తెలుగు ప్రజల మధ్య మరెన్నో పుట్టిన రోజు వేడుకలు సంతోషంగా జరుపుకోవాలని , ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి లో అగ్రభాగాన నిలపాలని ఆ భగవంతున్ని కోరుకొంటున్నాను. రాష్ట్రం అభివృద్ధి వైపు పరుగులు పెట్టిస్తున్న కోట్లాది మంది తెలుగు ప్రజల ఆరాధ్య దైవం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కలలు కన్న స్వర్ణాంధ్ర ఏపి 2047 విజన్ సాకారం కావాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా కమిటీని ఏర్పాటు చేసిన ఎపిసిసి అధ్యక్షురాలు షర్మిల రెడ్డి



కడప: వైఎస్ఆర్ జిల్లా డి.సి.సి కమిటీ ని ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధిష్టానం. పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి వై.యస్ షర్మిలా రెడ్డి గారి ఆదేశాల మేరకు కడప జిల్లా డిసిసి కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ మేరకు కడప జిల్లా కార్యదర్శి గా ప్రముఖ న్యాయవాది కర్నాటి భువన ఏకాదశ రెడ్డిని నియామకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ తులసి రెడ్డి గారు జిల్లా పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శిగా నియామకమైన భువన్ రెడ్డిని, అదే విధంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు అందరిని శాలువా బహూకరించి ఘనంగా సన్మానించడం జరిగింది.

## షిరిడి సాయిబాబా కు రజిత 'ఛత్రం' బహుకరణ



**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఏప్రియల్ 20:** రామచంద్రపురం శివాలయం పార్కు వద్ద ఉన్న శ్రీ కోదండ రామాలయంలోకొలువైయున్న, శ్రీషిరిడి సాయిబాబా వారికి ఆదివారం ఉదయం రామచంద్రపురం 23వ వార్డు శివాలయం వీధి కాపురస్తులు శ్రీ వాడ్రేవు రామ్మూర్తి సతీమణి వాడ్రేవు శ్రీ రాజరాజేశ్వరి సుమారు రెండు లక్షల ఇరవై వేలు విలువచేసే రజిత ఛత్రం బాబా కి బహుకరించారు. ఇటీవల మృతిచెందిన దివంగత వాడ్రేవు సుబ్బలక్ష్మి జ్ఞాపకార్థం ఈ రజిత ఛత్రాన్ని బహుకరించినట్లు ఆమె తెలిపారు. ఆలయ అర్చకులు మద్దిరాల రాజ్ కుమార్ ఛత్రానికి పూజలు చేసి స్వామివారికి అలంకరించారు. అనంతరం ఆలయ నిర్వహకులు మూడో వార్డు కౌన్సిలర్ అంకం శ్రీనివాస్, పాలూరి గోపాలకృష్ణ లకు ఛత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, 23వ వార్డు కౌన్సిలర్ వాడ్రేవు సాయిప్రసాద్, రత్న పద్మావతి , వాడ్రేవుశ్రీనివాస్ భాను గాయత్రి, వాడ్రేవు వీరేశలింగం, విన్నకోట శ్రీనివాస్ లలిత తదితరులు పాల్గొన్నారు.

## నారాయణగిరి షెడ్లలో అదనపు ఈవో తనిఖీలు




**అంకుశం న్యూస్ తిరుమల ఏప్రిల్ 20:** తిరుమలలో భక్తుల రద్దీ పెరగడంతో శ్రీవారి దర్శనానికి దాదాపు 20 గంటల సమయం పడుతోంది. ఈ నేపథ్యంలో నారాయణగిరి షెడ్ల వద్ద టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి ఆదివారం ఉదయం తనిఖీలు నిర్వహించారు. క్యూలైన్లలో భక్తుల కోసం చేసిన ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. భక్తులు ఇబ్బంది పడకుండా నిరంతరాయంగా అన్న ప్రసాదాలు, తాగునీరు పంపిణీ చేయాలని ఆదేశించారు. పెరుగుతున్న భక్తుల రద్దీకి అనుగుణంగా శ్రీవారి సేవకుల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవోలు రాజేంద్ర, హరీంద్రనాథ్, వీజీవో సురేంద్ర, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా అన్న ప్రసాద పథకానికి రూ.44 లక్షలు విరాళం



**అంకుశం న్యూస్ తిరుమల ఏప్రిల్ 20:** రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు 75 పుట్టినరోజు సందర్భంగా తిరుమలలోని తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద కేంద్రంలో ఒక రోజు అన్న ప్రసాద వితరణకు భాష్యం విద్యా సంస్థల అధినేత శ్రీ భాష్యం రామకృష్ణ రూ.44 లక్షలు విరాళంగా అందించారు. ఈ సందర్భంగా టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి దాతతో కలిసి అన్న ప్రసాద కేంద్రంలో భక్తులకు అన్న ప్రసాదాలను స్వయంగా వడ్డించారు. ఈ సందర్భంగా అన్న ప్రసాదాల రుచి, నాణ్యతపై నెల్లూరు, గుంటూరు, హైదరాబాద్, కర్నూలు భక్తుల నుండి అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. భక్తులందరూ రుచి, నాణ్యత అద్భుతంగా ఉందని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో రాజేంద్ర, వీజీవో సురేంద్ర, అన్నప్రసాదాల ప్రత్యేక అధికారి శాస్త్రీ తదితర అధికారులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్

# చెక్కులను పంపిణీ చేసిన మంత్రి సవితమ్మ





- పెనుకొండ క్యాంపు కార్యాలయం నందు మంత్రి సవితమ్మ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు .

**అంకుశం న్యూస్ పెనుగొండ ఏప్రిల్ 20:** శ్రీ సత్య సాయి జిల్లాలోనిపెనుకొండ నియోజకవర్గంలోని లబ్ధిదారులకు Rs. /- 11 లక్షల 90 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. కలిపి గ్రామానికి చెందిన మహేంద్ర కు 1,20,695 పెద్దామంతురు గ్రామంకు చెందిన మనోజ్ కుమార్ కు 3,02,382 శేషాపురం కిరణ్ కుమార్ కు 35,000 రూపాయల చెక్కును అందచేశారు. పాత్ర గాని పల్లి అలివేలమ్మ కు 10,000 రూపాయలు ,ఊటుకూరు దాసరి శంకరప్పకు 31,192 రూపాయల చెక్కును అందచేశారు. గుట్టూరు మాజీ సర్పంచ్ K సుబ్బరాయుడు 3,41,727 రూపాయల చెక్కును అదేవిధంగా ఆడదాకులపల్లి కంసల కవితకు 35,000 వేల రూపాయలు చెక్కును అందచేశారు. గోరంట్ల పట్టణం కు చెందిన రూపాయలు బి సాయి 52,500 డి సాకమ్మకు 78,213 గంగంపల్లి చింతకాయల పావనీకు 25,000 రూపాయల చెక్కును లబ్ధిదారులకు అందజేశారు. ఛాలకూరు సుజాతమ్మకు 65,000 వేల రూపాయలు ఓబుల దేవరపల్లి ఈడిగ రేణుకకు 13,000 బ్రాహ్మణపల్లి ఫక్రుద్దీన్ 20,227 సోమందేపల్లి సుధామణి 25,541 రూపాయల చెక్కులను మంత్రి సవితమ్మ అందచేశారు. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ వైద్య పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివిధ రకాల వ్యాధులకు వైద్యం చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఉదారంగా ఆర్థిక సాయం అందించి అండగా నిలుస్తున్న ప్రభుత్వం ఈ ఎన్డీఏ ప్రభుత్వం అని తెలియజేశారు.పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా CMRF నిధులు అందిస్తున్నామన్నారు. మీ కుటుంబానికి ఆసరాగా... ఇంటి పెద్దగా సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సాయం చేస్తున్న గొప్ప మానవతావాది మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు, బాధిత కుటుంబాల తరపున సీఎంకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

## గోశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,





**అంకుశం న్యూస్ అనంతపురం, ఏప్రిల్ 20 :** అనంతపురం జిల్లాఅనంతపురం నగరంలోని జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్దన్న ఇస్కాన్ గోశాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, సందర్శించారు. ఆదివారం ఇస్కాన్ గోశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ గోవులకు పచ్చ గడ్డి, అరటిపండ్లు, బెల్లంను స్వయంగా తినిపించారు. ఈ సందర్భంగా ఇక్కడ ఎన్ని ఆవులు ఉన్నాయి, గోశాలను ఎప్పుడు ఏర్పాటు చేశారు, ఎన్ని ఎకరాల విస్తీర్ణంలో గోశాల ఉంది, గోవులన్నీ బలంగా ఉన్నాయా, రోజు ఉదయం, మధ్యాహ్నం సాయంత్రం వాటికి ఇవ్వడానికి గడ్డికి ఇబ్బంది లేదా, తదితర వివరాలను ఇస్కాన్ గోశాల ఇంచార్జిని జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇస్కాన్ గోశాలలో 440 ఆవులు ఉన్నాయని, 2.70 ఎకరాలలో గోశాల ఉందని, గడ్డికి ఇబ్బంది లేదని, ఇతర వివరాలను ఇస్కాన్ గోశాల ఇంచార్జి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గోవుల సంరక్షణ బాగా చేయాలన్నారు. అనంతరం గోశాలలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో స్వామివారికి జిల్లా కలెక్టర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు జిల్లా కలెక్టర్ కి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా గోశాలకు అవసరమైన అదనపు భూమి కేటాయించాలని జిల్లా కలెక్టర్ ని ఇస్కాన్ గోశాల ఇంచార్జి కోరారు. నగరంలో పశువులు ఎక్కువగా ఉన్నాయని, వాటిని అక్కడ తీసుకెళ్లి సంరక్షిస్తామని తెలిపారు.

- ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కేశవనాయుడు, నగర పాలక సంస్థ కమిషనర్ బాలరాజు, పశుసంవర్ధక శాఖ జెడి వెంకటస్వామి, తహసీల్దార్ లు పుణ్యవతి, మోహన్ రావు, పశు సంవర్ధక శాఖ ఏడి రత్నకుమార్, ఇస్కాన్ గోశాల ఇంచార్జి దామోదర్ గౌరంగ దాస్, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పుట్టినరోజు సందర్భంగా

# మెగా రక్త దాన శిబిరంలోపాల్గొన్నఎమ్మెల్యే వేగుళ్ళ

- సీనియర్ ముఖ్యమంత్రి చంద్రబాబు





**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్:** ఓ యాభై ఏళ్ళు ముందు తరాల వారికి ఏమి అవసరమో ఇప్పుడే ఆలోచన చేయగల గొప్ప దార్శనికుడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని, ఆయన సంతోషకరమైన పుట్టిన రోజులు నిండు నూరేళ్ళు జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. మండపేట బస్టాండ్ వద్ద గల సూర్య కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన చంద్రబాబు పుట్టిన రోజు వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. చంద్రబాబు పుట్టిన రోజును పురస్కరించుకుని కూటమి నేతలు ఎమ్మెల్యే వేగుళ్ళ, జన సేన పార్టీ నేత వేగుళ్ళ లీలాకృష్ణ,మాజీ మున్సిపల్ చైర్మన్ చుండ్రు శ్రీ వర ప్రకాష్, టీడీపీ యువనేత కుమార్ బాబు, బిజెపి నాయకులు సాయిరాం, కోన సత్యనారాయణ ల ఆధ్వర్యంలో మెగా రక్త దాన శిబిరాన్ని నిర్వహించగా నియోజకవర్గం నలుమూలల నుండి కూటమి శ్రేణులు అధిక సంఖ్యలో హాజరై పెద్ద ఎత్తున రక్తదానం నిర్వహించారు. దాదాపు 450 మందికి పైగా రికార్డు స్థాయిలో రక్తదానం చేయడం విశేషం. అనంతరం రక్తదానం చేసిన వారికి ఎమ్మెల్యే వేగుళ్ళ సర్టిఫికెట్ లు పంపిణీ చేశారు. అంతకు ముందు నాయకులు, కార్యకర్తలు భారీ కేక్ ను కట్ చేసి చంద్రబాబు కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగుళ్ళ మాట్లాడుతూ ఒక్క భారతదేశం లోనే కాకుండా ప్రపంచం లోనే ఇంత గొప్ప ముందు చూపు గల ముఖ్యమంత్రిని చూడలేమన్నారు. ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేసి భవిష్యత్ తరాలకు ఉపయోగపడే విధంగా నిర్ణయాలు తీసుకోవడం ఒక్క చంద్రబాబు కే దక్కుతుందన్నారు. ఇప్పటికే హైదరాబాద్ ను ఐటీ హబ్ గా తీర్చిదిద్దిన చంద్రబాబు త్వరలో అమరావతిని అదే విధంగా అభివృద్ధి చేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. వచ్చే నెల 2వ తేదీన దేశ ప్రధాని నరేంద్ర మోడీ ద్వారా పునర్నిర్మాణ పనులకు చంద్రబాబు శ్రీకారం చుట్టనున్నట్లు చెప్పారు. ముఖ్యంగా అధినేత అడుగుజాడల్లో యువనేత లోకేష్ బాబు ఆదర్శవంతమైన నిర్ణయాలతో ముందుకు సాగుతున్నారని కొనియాడారు. జన సేన పార్టీ నేత వేగుళ్ళ లీలాకృష్ణ మాట్లాడుతూ చంద్రబాబు లోని కృషి, పట్టుదల, క్రమ శిక్షణ ను కూటమి శ్రేణులు అలవర్చుకోవాలని సూచించారు. కష్టాల్లో ఉన్న రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు విశేష కృషి చేస్తున్న నాయకుడు చంద్రబాబు అని కొనియాడారు. రాజమహేంద్రవరం ఎన్టీఆర్ ట్రస్ట్ సభ్యులు రక్తదాన శిబిర నిర్వహణకు సిబ్బంది సహకారం అందించగా కార్యక్రమంలో కూటమి శ్రేణులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించిన సత్యం వాసంశెట్టి ఫౌండేషన్

రోగులను పరీక్షించిన ప్రముఖ కార్పొరేట్ ఆసుపత్రి వైద్యులు

600 మందికి ఉచిత పరీక్షలు, మందులు పంపిణీ

**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఏప్రియల్ 20:** నవ్యంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు బాబు నాయుడు గారి 75 వ జన్మదినాన్ని పురస్కరించుకొని మీ ఆరోగ్యం- మా బాధ్యత అనే నినాదంతో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవ్ ద పీపుల్ ఆర్గనైజేషన్, కే టి సి విద్యాసంస్థల సౌజన్యంతో రామచంద్రపురం %వీవీ% ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరంకు విశేష స్పందన లభించింది. రామచంద్రపురం నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి ప్రజలు హాజరై ఉచిత వైద్యం, మందులు పొందారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ లతో కలిపి ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో ప్రముఖ కార్పొరేట్ ఆసుపత్రులైన అపోలో, మెడీ కవర్, మెడ్ వే సంజీవని, అగర్వాల్ కంటి ఆసుపత్రి తదితర ఆసుపత్రుల నుంచి వైద్యులు పాల్గొని ఉచితంగా వైద్య సేవలు, ఉచితంగా మందులు అందించారు. ఈ వైద్య శిబిరంలో అన్ని రకాల వ్యాధులతో పాటు, ముఖ్యంగా గుండె సంబంధిత వ్యాధులకు, స్త్రీల సమస్యలకు, కంటి నిపుణులచే వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో ఈసీజీ, బిపి, షుగర్ తదితర పరీక్షలు ఉచితంగా నిర్వహించి మందులు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ నవ్యాంధ్రప్రదేశ్ కు ప్రపంచ స్థాయి రాజధానిని నిర్మిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినోత్సవం సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించినట్టు తెలిపారు. తమ ఫౌండేషన్ తో కలిసి ఉచిత మెడికల్ క్యాంపుకు సహకరించిన సేవ్ ద పీపుల్ ఆర్గనైజేషన్ చైర్మన్ సుధీర్ కు , కే టి సి విద్యాసంస్థల చైర్మన్ చక్రవర్తికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. వైద్య శిబిరం అనంతరం సేవా దృక్పథంతో,సామాజిక సేవలో భాగంగా ఉచిత వైద్య సిబ్బంది పాల్గొన్న డాక్టర్ల బృందాన్ని, పాల్గొన్న సిబ్బందిని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ తరపున దుస్సాలువా, మెమెంటోలతో ఘనంగా సత్కరించారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 600 మంది వైద్యసహాయం పొందడం ఆనందకరమన్నారు. పేద పేదల ఆరోగ్యం కోసం, సంక్షేమం కోసం పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కి, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ సత్యం కి సేవ్ ద పీపుల్ చైర్మన్ సుధీర్ దంపతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున రోగులు హాజరయ్యారు.

# అనంతపురం చంద్రన్న జన్మదిన వేడుకలు

- స్వయంగా బైక్ నడిపిన ఎమ్మెల్యేలు దగ్గుపాటి, ఎంఎస్ రాజు
- కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ అంబికా, జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్
- 75అడుగుల చంద్రబాబు కటౌట్ కు పాలాభిషేకం





**అంకుశం న్యూస్ అనంతపురం ఏప్రిల్ 20:** అనంతపురం అర్బన్ నియోజకవర్గ చరిత్రలో గతంలో ఎప్పుడూ లేని విధంగా, కనివిని ఎరుగని రీతిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన వేడుకలు జరిగాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఒక పండుగ వాతావరణంలో ఈ వేడుకలు నిర్వహించారు. అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో ముందుగా అర్బన్ టీడీపీ కార్యాలయంలో వేడుకలను ప్రారంభించారు. అక్కడ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం అర్బన్ టీడీపీ కార్యాలయం నుంచి టవర్ క్లాక్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యేలు దగ్గుపాటి ప్రసాద్, ఎం.ఎస్.రాజు స్వయంగా బైక్ నడిపారు. ఎంపీ అంబికా, జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్ కూడా ఈ బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. టవర్ క్లాక్ వద్ద చంద్రబాబు భారీ కటౌట్ కు క్రేన్ సాయంతో పాలాభిషేకం చేశారు. అలాగే 75 కిలోల కేకును కూడా కట్ చేశారు. వేలాదిగా టిడిపి నాయకులు ఈ వేడుకల్లో పాల్గొనడంతో ఒక సందడి వాతావరణం కనిపించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ చంద్రబాబు మాకు దైవం లాంటి వ్యక్తి అని ఆయన ఎప్పుడూ నవ యువకుడిలా పని చేస్తుంటారని అన్నారు. టిడిపిని స్థాపించి ఎన్టీఆర్ దేవుడయ్యారని అదే పార్టీని తన భుజ స్కందాల మీద మోస్తూ చంద్రబాబు కూడా దేవుడయ్యారన్నారు. ఒక దైవానికి తప్ప ఇంతటి ఆరాధన అభిమానం మరెవరికి ఉండవన్నారు. ఆయన విదేశాల్లో ఉన్నా ఒక తిరునాళ్ల తరహాలో జన్మదిన వేడుకలు గల్లీ నుంచి ఢిల్లీ వరకు జరుగుతున్నాయన్నారు. గతంలో అర్బన్ నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని నేను ఎమ్మెల్యేగా వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. కార్యకర్తలు నాయకుల ఆత్మస్థైరమే నారా లోకేష్ అని ఆయన ప్రోత్సాహంతోనే కోటి సభ్యత్వాలు చేసినట్లు వివరించారు. మరోవైపు ఎంఎస్ రాజు మాట్లాడుతూ చంద్రబాబు నిత్య పోరాట యోధుడని ఆయన వేసిన అభివృద్ధి, సంక్షేమ బాటలు రాజకీయాల్లో ప్రతి ఒక్కరికి స్ఫూర్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం అర్బన్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జకీవుల్లా మరణంపై అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ దిగ్భ్రాంతి


ఇంతలోనే ఒక మంచి నాయకున్ని కోల్పోవాల్సి వస్తుందనుకోలేదు

జకీవుల్లా మరణం పార్టీకి తీరని లోటు.. ఎమ్మెల్యే దగ్గుపాటి



**అంకుశం న్యూస్ అనంతపురం ఏప్రిల్ 20:** అనంతపురం జిల్లాలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం నిన్నటి వరకు కలిసే కార్యక్రమాల్లో పాల్గొన్నాం ఇంతలోనే ఇంత ఘోరం జరుగుతుందని ఊహించలేదని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి, మాజీ ఎంపీ సైపుల్లా కుమారుడు జకీవుల్లా గుండెపోటుతో మరణించడంపై ఆయన తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని ఇప్పటికీ నమ్మలేకపోతున్నానన్నారు. ఇటీవల ఒక కార్యక్రమంలో ఇద్దరం కలిసి తెలుగుదేశం పార్టీ విషయాల గురించి చర్చించుకున్నామని గుర్తు చేసుకున్నారు. అర్బన్ నియోజకవర్గంతో పాటు జిల్లా టీడీపీకి జకీవుల్లా చేసిన సేవలు మరువలేనివన్నారు. ఆయన మరణం తీరని లోటని ఎమ్మెల్యే అన్నారు. జకీవుల్లో తనకు ఎప్పటి నుంచే తెలిసినప్పటికీ ఎన్నికల ముందు నుంచి మా స్నేహం బలపడిందన్నారు. ఎన్నికల్లో తన గెలుపు కోసం ఎంతో కష్టపడ్డారన్నారు. అలాంటి నాయకుడు ఇంత తొందరగా దూరమవుతారని ఊహించలేదన్నారు. జకీవుల్లా తండ్రి సైపుల్లాతో పాటు ఆయన కుటుంబానికి ఎమ్మెల్యే దగ్గుపాటి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## ప్రపంచ ఆర్య వైశ్య మహాసభ తెలంగాణా లో జరిగిన సందర్బంగా సన్మానం అందుకొంటున్న ధర్మవరం మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీ మతి అంబటి అరుణశ్రీ




**అంకుశం న్యూస్ ధర్మవరం, ఏప్రిల్ 20:** తెలంగాణ రాష్ట్ర ప్రపంచ ఆర్య వైశ్య మహాసభ ఆధ్వర్యంలోబేగం పేట టూరిజం ప్లాజా ప్రాంగణం లో ఏర్పాటు చేసిన ఈ సమావేశం లో పలువురు ఆర్య వైశ్య సోదరులు తమ సంస్థ ప్రగతి గురించి వివరించారు. సత్య సాయి జిల్లా ధర్మవరం మార్కెట్ యార్డు చైర్మన్ గా శ్రీ మతి అంబటి అరుణ శ్రీ పదవీ బాధ్యత లు చేపట్టడం పట్ల సదస్సు లో పలువురు శ్రీ మతి అంబటి అరుణ శ్రీ ని ఘనంగా సన్మానించారు.మరియూ బీజేపీ జాతీయ కౌన్సిల్ మెంబర్ అంబటి సతీష్ కుమార్,నిర్వాహకులు బాబూ రావు బృందం తదితరులు పాల్గొన్నారు.